# కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాల – అనంతపురము

## ద్వితీయ భాషల విభాగముల కార్యక్రమముల వివరాలు

*(తెలుగు, సంస్కృతము, హింది)*

## *విద్యా సంవత్సరము 2017-18*

*(జూన్ 19 నుండి నవంబరు 26 వ తేదీ వరకు)*

### కార్యక్రమ నిర్వాహకులు

*బి. హేమమాలిని,* తెలుగు విభాగం

*బి. ప్రహ్లాద,* తెలుగు విభాగం

*జె. కృష్ణవేణి,* హిందీ విభాగం

*డా॥ కె.కె.వి. శర్మ,* సంస్కృత విభాగం

## ద్వితీయ భాషల విభాగములు నిర్వహించిన కార్యక్రమముల క్రమ సూచిక


| వరుస సంఖ్య | కార్యక్రమం పేరు | నిర్వహించిన తేదీ | పేజీ క్రమ సంఖ్య |
|---|---|---|---|
| 1 | బ్రిడ్జ్ కోర్సు | జూలై 3,4,5వ తేదీలు | 3-4 |
| 2 | గురుపూజోత్సవ సభ | 10-07-2017 | 5-8 |
| 3 | గుఱ్ఱం జాషువా సంస్మరణ సభ | 24-07-2017 | 9-10 |
| 4 | సంస్కృత భాషా దినోత్సవం | 10-08-2017 | 11-13 |
| 5 | తెలుగు భాషా దినోత్సవం | 29-08-2017 | 14-25 |
| 6 | ఉపాధ్యాయ దినోత్సవం | 05-09-2017 | 26-34 |
| 7 | హిందీ దినోత్సవం | 23-09-2017 | 35-38 |
| 8 | వర్చువల్ ల్యాబ్‌లో బోధన | 23-09-2017 | 39-40 |
| 9 | వ్యాసరచన, వక్తృత్వ పోటీలు | 21-10-2017 | 41 |


## ద్వితీయ భాషల విభాగాధిపతుల వృత్తి సంబంధిత అభివృద్ధికి సంబంధించిన వివరాలు


| వరుససంఖ్య | కార్యక్రమం పేరు | నిర్వహించిన తేదీ | పేజీ క్రమసంఖ్య |
|---|---|---|---|
| 1 | కామర్స్ విభాగం వారు నిర్వహించిన ఆహార పదార్థాల ప్రదర్శనలో న్యాయ నిర్ణేతకు సహకారం | 17-10-2017 | 42 |
| 2 | మైసూరులో తెలుగుపై జరిగిన 6 రోజుల వర్క్‌షాపులో పాల్గొన్న తెలుగు విభాగాధిపతి | 3-7-17 నుంచి 8-7-17 వరకు | 43 |
| 3 | ఆర్ట్స్ కళాశాల వారి బీ.ఓ.యస్ సమావేశంలో పాల్గొన్న హిందీ విభాగాధిపతి | 4-7-2017 | 44 |
| 4 | అనంతపురం శంకర మఠంలో జరిగిన అష్టావధాన కార్యక్రమంలో పృచ్ఛకునిగా పాల్గొన్న కె.కె.ని శర్మ | 26-11-2017 | 45 |
| 5 | తిరుమల తిరుపతి దేవస్థానం వారి అష్టాదశ పురాణ-ఇతిహాస ప్రాజెక్టులో భాగంలో స్కాంద పురాణంలోని కొన్ని భాగాలను అనువాదం చేసిన సందర్భంగా ప్రశంసా పత్రం అందుకొంటున్న డా॥ కె.కె.ని శర్మ | 14-12-2017 | 46 |

# బ్రిడ్జ్ కోర్సు నిర్వహణ – కార్యక్రమ నివేదిక

కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థినులకు ఉన్నత విద్యకు పరిచయం చేయడానికి, వారికి విషయావగాహన కలిగించడానికి ద్వితీయ భాషల విభాగములు సంయుక్తంగా జూలై 3,4,5 వ తేదీలలో బ్రిడ్జ్ తరగతులను నిర్వహించాయి. ఇందులో విద్యార్థినులకు భాషా సాహిత్యాలపై ఉన్న అవగాహనను పరిశీలించి, వారికి లోతైన విషయ పరిశీలన ఎలా చేయాలో వివరించారు. అలాగే భాషా సాహిత్యాలు మన జీవితంలో నిర్వహించే పాత్ర ఎటువంటిదో, సాహిత్యం వ్యక్తి వికాసానికిఒక చక్కటి సాధనంగా ఎలా ఉపకరిస్తుందో విశ్లేషించారు. ఈ సందర్భంగా భాష ఏదైనా ఎంతో ప్రత్యేకమైనదని, తమ సంస్కృతిని, ఆచార వ్యవహారాలను తెలుసుకోవాలంటే భాష,సాహిత్యం అతి ముఖ్యమైన సాధనాలని విద్యార్థినులకు అవగాహన కలిగించారు.



జూలై 3,4,5 తేదీలలో ద్వితీయ భాషా విభాగములు సంయుక్తంగా నిర్వహించిన బ్రిడ్జ్ కోర్సుకు సంబంధించిన చిత్రమాలిక









## వ్యాస పౌర్ణమి సభా కార్యక్రమ నివేదిక

కార్యక్రమం పేరు - గురుపూజోత్సవ సభ
నిర్వహించిన సందర్భం - వ్యాసపౌర్ణమి
నిర్వహించిన తేది - 10-07-2017
కార్యక్రమ నిర్వాహకులు - కళాశాల ద్వితీయ భాషల విభాగములు
పాలొన్న వారు - ప్రథమ సంవత్సర విద్యార్థినులు, కళాశాల ఉపన్యాసకులు
సభాధ్యక్షత - కళాశాల ప్రధానోపన్యాసకులు
ముఖ్య అతిథి - శ్రీ జోస్యుల సదానంద శాస్త్రి
కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం - విద్యార్థినులకు గురువు గొప్పదనాన్ని, విశిష్టతను తెలియజేయడం.

కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో 10-07-2017 న వ్యాస పౌర్ణమి సందర్భంగా కళాశాల ద్వితీయ భాషల విభాగాల ఆధ్వర్యంలో గురు పూజోత్సవ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానోపన్యాసకులు శ్రీమతి పి.కళ్యాణి గారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు మరియు అష్టావధాని శ్రీ జోస్యుల సదానందశాస్త్రి గారు విచ్చేశారు. కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభ మయింది. విద్యార్థినులు గురువును స్మరిస్తూ ప్రార్థ నా గీతాన్ని ఆలపించారు. అధ్యక్షుల తొలి పలుకులలో ప్రధానోపన్యాసకులు మాట్లాడుతూ మన జీవితం లో తల్లి, తండ్రి తరువాత గురువు స్థానం ఎన్నదగినదని, మనలోని అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞాన జ్యోతిని వెలిగించే దీపం గురువని, అటువంటి గురువును జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ, వ్యాస పౌర్ణమి ముఖ్య ఉద్దేశ్యాన్ని, దానిని నిర్వహించుకోవడం వెనుక ఉన్న అంతరార్థాన్ని చెప్పి, వ్యాస మహర్షి రచనలను పరిచయం చేసి, ఆయన రచనలలోని సారాన్ని విద్యార్థిను ల మనసులను ఆకట్టుకునే విధంగా చెప్పారు.

విద్యార్థినులు గురువులను గురించి, వ్యాసపౌర్ణమి విశిష్టతను గురించి ఉపన్యాసాలు చేశారు. కళాశాలలోని ఇతర ఉపన్యాసకులు తమ జీవితాలలో తమను ప్రభావితం చేసిన గురువులతో తమకున్న అనుబంధాన్ని విద్యార్థినులతో పంచుకున్నారు. విద్యార్థినులు గురువులను గురించిన గీతాలను ఆలపిం చారు. చివరకు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ద్వితీయ భాషల విభాగాధిపతులు శ్రీమతి బి. హేమమాలిని, కుమారి. జె.కృష్ణవేణి డా॥ కె. కాశీ విశ్వేశ్వర శర్మ, కళాశాల విద్యార్థినులు, ఇతర ఉపన్యాసకులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

**కళాశాల ప్రధానోపన్యాసకుల సంతకం**